విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 7 ఆగస్టు 2024 పేజీలు : 4 వెల : 2.00

## పర్యావరణాన్ని కాపాడుదాం



**హుస్నాబాద్ ఆగస్టు 6 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని అందుకు విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు మంగళవారంహుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త చెరువు వద్ద స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తోకలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛధనం – పచ్చదనం లో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని కొత్త చెరువు ను పరిశీలించి అక్కడ చేయాల్సిన పనులు ,మరమత్తులు తదితర అంశాల పై కలెక్టర్ తో చర్చించారుఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూమన జీవితంలో స్వచ్ఛదనం – పచ్చదనం ఒక భాగం చేసుకోవాలని మన తరాలకు మన బాధ్యత నిర్వహించాలి.మన ఇల్లు మన పరిసరాలు ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని భావిస్తామో పట్టణం,మనం నివసించే ప్రాంతాల్లో కూడా స్వచ్ఛ ధనం – పచ్చదనం అలగే ఉండాలని బాధ్యత తీసుకోవాలని భవిష్యత్ లో రాబోయే తరానికి ఎలాంటి పొరపాటు లేకుండా ఆరోగ్యంగా బతకడానికి ఎప్పటి నుండే చర్యలు తీసుకోవాలనీ ప్రతిజ్ఞ చేయాలని కోరారు.మనం వీలైనంత వరకు స్వచ్ఛమైన గాలి , తాగే నీరు,వాతావరణ కలుషితం, మనం తినే ఆహారం కలుషితం కాకుండా చూసుకోవాలి .స్వచ్ఛ ధనం – పచ్చదనం కార్యక్రమం రాష్ట్రం మొత్తం విధిగా పాల్గొనాలి. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి.మీ శాసన సభ నియోజకవర్గం సభ్యుడిగా మీ వైద్యం ,వైద్యం నా బాధ్యత అని భరోసా ఇచ్చారు

## తమది మాటల ప్రభుత్వం కాదు..
# చేతల ప్రభుత్వం..




**మన వార్త** సూర్యాపేట జిల్లాలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.హుజూర్ నగర్లో ఐటిఐ కాలేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన తర్వాత ఆయన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం హుజూర్ నగర్లో నిర్మిస్తున్న 2160 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 2009లో తాము ప్రారంభించిన హౌసింగ్ కాలనీకే బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అని చెప్పుకుంటుందని ఎద్దేవా చేశారు. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని, వచ్చే ఏడాది జనవై వరకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులకు అందజేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఆయనే మాకు స్ఫూర్తి...



**మన వార్త** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ తమకు స్ఫూర్తిప్రధాత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి మొదటి నుండి జయశంకర్ అండగా ఉన్నారని గుర్తు చేశారు. ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఢిల్లీలో కేసీఆర్తో కలిసి జయశంకర్ 36 పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు ఇప్పించారన్నారు. జయశంకర్ స్ఫూర్తితోనే తెలంగాణలో కేసీఆర్ పాలన నడిచిందన్నారు. ఆయనకు గుర్తుగానే జయశంకర్ పేరుతో జిల్లాను ఏర్పాటు చేసుకున్నామని, వ్యవసాయ యూనివర్సిటీకి జయశంకర్ పేరు పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావు, కేపీ వివేకానంద, గంగుల కమలాకర్, జగదీశ్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ ఎంపీలు దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎర్రబెల్లి దయాకరరావు, పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నిశితంగా
# గమనిస్తున్న ప్రపంచ దేశాలు



**మన వార్త** బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని అమెరికా తెలిపింది. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు ప్రజాస్వామ్య పద్దతిలో జరగాలని సూచించింది. సైన్యం చొరవ తీసుకొని హింసను తగ్గించేందుకు చేసిన ప్రయత్నాలను అభినందిస్తున్నట్లు అమెరికా జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి తెలిపారు.కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వం దేశంలో జరిగిన హింసాత్మక ఘటనలపై నిష్పక్షపాత, పారదర్శక దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని తెలిపింది.

## గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం
# అధికారులకు ట్రైనింగ్




**మన వార్త** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులకు ఓటర్ జాబితా రూపకల్పనపై ట్రైనింగ్ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సెక్రటరీ అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్లకు సోమవారం లేఖ రాశారు.ఈ పక్రియ ఈ నెల 10వ తేదీ వరకు పూర్తి చేయాలని లేఖలో పేర్కొన్నారు. త్వరలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, రూపకల్పనపై నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఇందుకు అసెంబ్లీ ఓటర్ లిస్ట్ ను పరిగణనలోకి తీసుకుంటామని లేఖలో సెక్రటరీ స్పష్టం చేశారు. త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఈసీ పనులు మొదలుపెట్టిందని ఆయన తెలిపారు. ఓటర్ జాబితా రూపకల్పనపై ఇటీవల జిల్లా అధికారులు పంపిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్?కు 2 రోజుల పాటు ఈసీ ట్రైనింగ్ నిర్వహించింది.

# పిల్లల్ని బస్టాండులో వదిలేసారు



**–స్థానికంగా కలకలం రేపిన ఘటన...**

**వటాన్ చెరువు ఆగస్టు 6 ( మన వార్త ప్రతినిధి ):** పటాన్ చెరువు బస్టాండ్ లో 5 ఆగస్ట్ 2024 సాయంత్రం ఇద్దరు చిన్న పిల్లల్ని గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లిపోయారు. ఇందులో ఒక బాబు(4), పాప(1) మాటలు కూడా సరిగ రాని పిల్లలు తమ వారి కోసం ఎదురు చూస్తూ అక్కడే ఉండిపోయారు ఎవరు రాక పోవడంతో పిల్లలను బస్టాండ్ స్వీపర్ అక్కున చేర్చుకున్నారు. స్థానికులు పిల్లల గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని పిల్లల తల్లిదండ్రుల ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. పోలీసులు %×జణూ% అధికారులను సంప్రదించి వారికి పిల్లల్ని అప్పగించేందుకు చర్యలు చేపట్టారు. ఈ పిల్లలను గుర్తించి తెలిసిన వాళ్లు పటాన్ చెరు పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్స్
# తింటున్నారా?



**మన వార్త** వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్స్ తినడం మంచిది కాదు. ఎందుకంటే ఈ సీజన్‌లో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంది. గాలిలో తేమ పెరగడం వల్ల బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. దీన్నిబట్టి బహిరంగంగా విక్రయించే వీధి ఆహార పదార్థాల పరిశుభ్రతపై ప్రశ్నలు తలెత్తడం సహజం. వీటిని తినడం వల్ల కడుపునొప్పి, విరేచనాలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, ఈ సీజన్‌లో బయట భోజనం చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని ఆహార పదార్థాలు కూడా తినొద్దు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు కూడా కలుషితమవుతుంది. ఆ నీటిని ఈ ఫుడ్స్ తయారీలో వాడవచ్చు. ఇలా తయారుచేసిన ఆహారాలు తింటే డైజెస్టివ్ ఇన్ఫెక్షన్లు, ఫుడ్ పాయిజనింగ్ వంటి ప్రమాదాలు పెరుగుతాయి. ఈ సీజన్‌లో పచ్చి కూరగాయలపై బ్యాక్టీరియా ఉండే అవకాశం ఎక్కువ. వర్షాకాలంలో వాతావరణం బ్యాక్టీరియా, శిలీంధ్రాల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాకాలంలో చేపలు, రొయ్యలు, పీతలు వంటి సీ ఫుడ్, రెడ్ మీట్ కలుషితం కావడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ఇవి తాజాగా దొరకడం కష్టం. సరిగ్గా నిల్వ చేయని, పచ్చిగా తినే మాంసం, సీ ఫుడ్ వల్ల అనారోగ్యాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి కొన్ని నెలల పాటు వీటిని తినకూడదు. వర్షాకాలంలో పండ్లు కోసిన వెంటనే తినాలి. కట్ చేసి, తోలు తీసివేసిన చాలాసేపటి వరకు వీటిని పక్కన పెడితే అనారోగ్యాల ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వర్షాకాలంలో వాటిని తినడం తగ్గించాలి. ఎందుకంటే ఈ సీజన్‌లో ఆకుకూరలు పండించే ప్రదేశాలు అపరిశుభ్రంగా మారుతాయి. చిత్తడి నేలల్లో పండిచేవి, రవాణా సమయంలో సరైన శ్రద్ధ తీసుకోని, బురద అంటుకునే ఆకుకూరలు తినకూడదు. వీటితో బ్యాక్టీరియా వల్ల వ్యాధులు రావచ్చు. వర్షాకాలపు తేమ వాతావరణంలో పాలు, పెరుగు, పనీర్ వంటి పాల ఉత్పత్తులలో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుంది. మామూలుగా వర్షాకాలంలో పాల ఉత్పత్తులు చాలా త్వరగా చెడిపోతాయి. అందుకే వీటిని తినడం తగ్గించాలి.

## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు హైకోర్టు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6( మన వార్త ప్రతినిధి)** చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న హై కోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ,సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలలలో పారదర్శక మరియు హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని హై కోర్టు ఆదేశించింది.

## జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే



**హన్మకొండ ఆగస్టు 6 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ) :** హనుమకొండ ఏకశిలా పార్కు లోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి తెలంగాణ నిర్మాణానికి కృషిచేసిన ఆయన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ నివాళులర్పించే కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు



**గజ్వేల్ ఆగస్టు 6(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిరస్మరణీయుడు అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించిన నర్సారెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,కాంగ్రెస్ నేతలు సుభాష్ చంద్రబోస్, గంగిశెట్టి రాజు, నంగునూరి సత్యనారాయణ, సమీర్, సర్దార్ ఖాన్, అజార్, జానీ, నక్క రాములు గౌడ్, వేమూరి ముత్యాలు, గాడి పల్లి శ్రీనివాస్, మోహన్, బెజుగామ శివారెడ్డి, రవీందర్ రెడ్డి,సురేష్, వెంకటేశ్వర్లు,కన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేసిన ఆర్టీసీ డిఎం



**సైదాపూర్ ఆగస్టు 6 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో హుజురాబాద్ డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని మరియు శుభకార్యాలకు దేవాలయాల దర్శనాలకు ఆర్టీసీ బస్సు సేవలు వినియోగించుకోవాలని మరియు కార్గో సేవలను వినియోగించుకొని ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు అనంతరం మండలంలోని సైదాపూర్ మండలం సైదాపూర్ వెనుకేపల్లి జంట గ్రామాల దివ్యాంగులకు ఆర్టీసీ తరఫున ఉచిత బస్సు పాసులను అందజేశారు . ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వీ రవీందర్ నాథ్ పాల్గోన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూతురు విద్వాన్ రెడ్డి, సుధాకర్, ఆర్టీసీ సిబ్బంది పీఏ టీ వివిఆర్ రెడ్డి , దివ్యాంగులు , ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## విఠల్ గౌడ్ ను సన్మానించిన జై గౌడ్ సంఘం



**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా సీనియర్ ఎజెంట్ ఇ విఠల్ గౌడ్ ను జై గౌడ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మధ్య జరిగిన జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ ఎల్ఐసి ఉమ్మడి సంస్థల జనరల్ బాడి ఎన్నికల్లో ఇ విఠల్ గౌడ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఇ విఠల్ గౌడ్ ను శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బీజేపీ విఠల్ గౌడ్, మాణిక్ ప్రభు గౌడ్, సంతోష్ గౌడ్, దత్తు గౌడ్, హన్మ గౌడ్, రంగయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, లక్ష్మయ్య గౌడ్, శేకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, రాజు గౌడ్, వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయ శంకర్ జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఆగష్టు 6 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** తెలంగాణ ఉద్యమ సూత్రధారి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయ శంకర్ ఉద్యమ స్ఫూర్తిని కమీషనర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహారా ఇండియా సంస్థపై తప్పుడు సమాచారం ఇచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి



**వేములవాడ ఆగస్టు 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** సోమవారం జరిగిన పార్లమెంటు సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు అడిగిన ప్రశ్నలకు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన ఆర్థిక మంత్రి సీతారామన్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వం పోర్టల్ ద్వారా ఆన్లైన్లో సహారా లో పెట్టిన ఖాతాదారులు అప్లై చేసుకోవాలని 2023 జూలై అమిత్ షా ప్రకటిస్తే నాలుగు కోట్ల మంది దరకాస్తుదారులు అప్లై చేసుకుంటే కేవలం 361 కోట్ల రూపాయలు 24 లక్షల మందికి ఇచ్చినట్లు అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా చెప్పినారు, కానీ సోమవారం జరిగిన సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ నిర్మల్ మేము డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం 24 వేల కోట్లు బ్యాలెన్స్ మా దగ్గర ఉన్నాయి ఖాతాదారులు తీసుకోవడానికి సిద్ధంగా లేరు అని పార్లమెంట్లో చెప్పడం సిగ్గుచేటు గత పది సంవత్సరాల నుంచి పేద మధ్యతరగతి ప్రజలు మా డబ్బులు మాకు ఇవ్వండి అని రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తా ఉంటే సీతారామన్ కి కనిపించడం లేదా? డబ్బులు రాక ఎంతో మధ్యతరగతి కుటుంబాలలో చీకటి అలుముకుంది ఎంతోమంది ఖాతాదారులు ఏజెంట్లు చనిపోవడం జరిగింది వృద్ధాపంలో పనికి వస్తాయని చదువులకు ఉపయోగపడతాయని గంపెడు ఆశతో పొదుపు చేసుకుంటే ఏ అవసరానికి పనికి రాకుండా పోయాయి. ఇప్పటికైనా అప్లై చేసుకున్న నాలుగు కోట్ల మంద కి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ఇప్పటికైనా సీతారామన్ చెప్పినటువంటి మాటలు నిలబెట్టుకోవాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం మేం డబ్బులు ఇవ్వడానికి ఉన్నాం తీసుకోవడానికి కాతదారులు లేరు అని అనడం వల్ల ఖాతాదారులందరూ ఆచార్యానికి గురయ్యారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సహారా ఇండియా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూజిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీ బాలయ్య రాష్ట్ర నాయకులు వి నర్సయ్య నరేందర్ రజియా రామస్వామి లు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



**జహీరాబాద్, 6 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ లో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ జయంతి ఉత్సవాల గోడ పత్రికను జై గౌడ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. పాపన్న గౌడ్ 374వ జయంతి జాతీయ వారోత్సవాలను జయప్రదం చేయాలని చలో హైదారాబాద్ అనే గోడ పత్రికను, పుస్తకాన్ని విడుదల చేశారు. జహీరాబాద్ లో పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పుటకు తీర్మానించి, స్థలం కేటాయించాలని, జిల్లా పాలనాధికారికి, స్థానిక పురపాలక సంఘం కమీషనరుకు వినతి పత్రం అందించారు. ఆగష్టు11న హైదారాబాద్ రవీంద్ర భారతిలో జరిగే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాణిక్ ప్రభు గౌడ్, ఇ విఠల్ గౌడ్, సంతోష్ గౌడ్, దత్తు గౌడ్, హన్మగౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సహారా ఇండియా సంస్థపై పార్లమెంటులో తప్పుడు సమాచారం



**సిరిసిల్ల ఆగస్టు 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** సోమవారం జరిగిన పార్లమెంటు సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు అడిగిన ప్రశ్నలకు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన ఆర్థిక మంత్రి సీతారామన్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వం పోర్టల్ ద్వారా ఆన్లైన్లో సహారా లో పెట్టిన ఖాతాదారులు అప్లై చేసుకోవాలని 2023 జూలై అమిత్ షా ప్రకటిస్తే నాలుగు కోట్ల మంది దరకాస్తుదారులు అప్లై చేసుకుంటే కేవలం 361 కోట్ల రూపాయలు 24 లక్షల మందికి ఇచ్చినట్లు అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా చెప్పినారు, కానీ సోమవారం జరిగిన సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ నిర్మల్ మేము డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం 24 వేల కోట్లు బ్యాలెన్స్ మా దగ్గర ఉన్నాయి ఖాతాదారులు తీసుకోవడానికి సిద్ధంగా లేరు అని పార్లమెంట్లో చెప్పడం సిగ్గుచేటు గత పది సంవత్సరాల నుంచి పేద మధ్యతరగతి ప్రజలు మా డబ్బులు మాకు ఇవ్వండి అని రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తా ఉంటే సీతారామన్ కనిపించడం లేదా? డబ్బులు రాక ఎంతో మధ్యతరగతి కుటుంబాలలో చీకటి అలుముకుంది ఎంతోమంది ఖాతాదారులు ఏజెంట్లు చనిపోవడం జరిగింది.వృద్ధాపంలో పనికి వస్తాయని చదువులకు ఉపయోగపడతాయని గంపెడు ఆశతో పొదుపు చేసుకుంటే ఏ అవసరానికి పనికి రాకుండా పోయాయి. ఇప్పటికైనా అప్లై చేసుకున్న నాలుగు కోట్ల మంది కి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉన్నాము.ఇప్పటికైనా సీతారామన్ చెప్పినటువంటి మాటలు నిలబెట్టుకోవాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం మేం డబ్బులు ఇవ్వడానికి ఉన్నాం తీసుకోవడానికి ఖాతదారులు లేరు అని అనడం వల్ల ఖాతాదారులందరూ అశ్చర్యానికి గురయ్యారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సహారా ఇండియా కార్యకర్తలు దేవానంద్, భూమేష్, ప్రవీణ్, రామకృష్ణ, అనిల్, వసంత్, వీరేశం, వెంకటస్వామి, సంజీవ రావు, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్, రవీందర్, కనకయ్య, సురేష్, ఆంజనేయులు లు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6( మన వార్త ప్రతినిధి)** కొత్తగూడెం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించి 1969 ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారిని అన్నివిధాలా ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ఆగస్టు 5న జరిగిన పోలీసుల కాల్పుల్లో మృతిచెందిన కె రాంచందర్, ఎండి దస్తగిరి సంతాప సభ సందర్భంగా సోమవారం బస్టాండు సెంటరులోని అమరవీరుల స్థూపం వద్ద నాటి ఉద్యమకారులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ వివక్షతకు గురవుతున్న తెలంగాణలో 1969లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే 2009లో తారాస్థాయిలో ప్రారంభమైన ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు, నాడు ఉద్యమంలేకుంటే తెలంగాణ రాష్ట్రము ఏర్పడేదే కాదన్నారు. తెలంగాణ ఉద్యమానికి భీజం పోసిన నాటి ఉద్యమకారులని తెలంగాణ సమరయోధులుగా గుర్తించి పెన్షన్, గృహవసతి, రైతులు అందించి ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారులు ఆశిర్వాదం, రామకృష్ణ మూర్తి, కొల్లేటి రాందాసు తదితరుల విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించేందుకు అధికారులకు సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గొల్లపల్లి దయానందరావు, మ్యాథ్యూస్, కందుకూరి మదనయ్య, కూచన కృష్ణారావు, తాండ్ర కృష్ణార్జునరావు, అబ్బు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సిబ్బందికి ఆత్మీయ సన్మానం..



**జమ్మికుంట,ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):** సాధారణ బదిలీల్లో భాగంగా వ్యవసాయ మార్కెట్ నూతన కార్యదర్శికి అదేవిధంగా పాత కార్యదర్శికి ఆత్మీయ సన్మానం.జమ్మికుంట యువసేన మార్కెట్ కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రెడ్డి నాయక్ కు ఆత్మీయ వీడుకోలు, అదేవిధంగా బదిలీపై వచ్చిన నూతన కార్యదర్శి మల్లేష%శీ% కు ఘన స్వాగతం పలుకుతూ ఆర్థిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఖరీదుదారులు, ఆర్థిదారులు, కార్యాలయ సిబ్బంది శాలువాలతో గజ మాలతో ఘనంగా సన్మానించారు.అదేవిదంగా బదిలిపై సూపర్వైజర్ లక్ష్మణ్, ఏ ఏం సీ ఎండి సాబీర్ బాబా లను సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్థిక సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న కార్యదర్శి రెడ్డి నాయక్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు, ఖరీదారులకు, అర్థిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నతమైన సేవలు అందించాలని కొనియాడారు., రైతులకు అర్థిదారులకు, కర్తిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన కార్యదర్శి మల్లేశం సేవలందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆర్థిదారులు, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు...




**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటిల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదని ఆయన సేవలను కొనియాడారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారని చెప్పారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్న మహోన్నత వ్యక్తి అని అన్నారు. జయశంకర్ అడుగు జాడలలో యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, మున్సిపల్ ఎఈ వరుణ్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ వాణి,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలోని కార్యాలయం ముందు బీసీ నాయకుల ధర్నా..



**కరీంనగర్,ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి ):** దేశంలో బీసీ కుల గణన చేపట్టాలని ఢిల్లీలోని కార్యాలయము కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే బీసీ కుల గణన చేపడుతామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కుల గణన చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్, నాయకులు బోనేల భాస్కర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి..



**వీణవంక ఆగష్టు 6 (మన వార్త ప్రతినిధి):** కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వీణవంక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన 86 మందికి చెక్కులు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అని, చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పేరిట లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీధర్, తహసీల్దార్ లక్ష్మణ్, డిప్యూటీ తహసీల్దార్ నిజామొద్దీన్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తల్లి పేరుతో చెట్టు నాటిన ఆకుల రాజేందర్..



**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా తల్లి పేరుతో చెట్టు అనే కార్యక్రమాన్ని రెండు రోజులునిర్వహిస్తున్న సందర్భంలో జమ్మికుంట పట్టణంలోని బాలికల వసతి గృహంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ వాళ్ళ తల్లి పేరుతో చెట్లు నాటారు. దేశం సురక్షితంగా ఉండాలంటే మానవాళికి చెట్ల అవసరమని, ప్రభుత్వాలు పెట్టిన చెట్లను కాపాడలేకపోవడం వలన, ప్రతి కార్యకర్త తల్లి పేరుతో చెట్టు పెట్టి వాటిని తల్లిలా కాపాడాలని ఆలోచనతో ప్రధానమంత్రి ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆకుల రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు అప్ప%శీ% మధు యాదవ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు ముకుంద సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, గిరగిన విజేందర్, కైలాసకోటి గణేష్, యమసాని సమ్మయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్



**జహీరాబాద్, ఆగష్టు 6 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయంకర్ జయంతి సందర్భంగా శాసన సభ్యుడి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని దారాపోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామా రవి కిరణ్ గుప్త, బండి మోహన్, మహమ్మద్ యాకూబ్, ప్రభు యాదవ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, తులసీదాస్ గుప్తా, కలీం, శివప్ప, మహ్మద్ అలీ, నరేష్ రెడ్డి, శ్రీకాంత్, గణేష్, ఇబ్రహీం, చంద్రయ్య, దేవిదాస్, అశోక్ రెడ్డి, ఇబ్రహీం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం..




**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని గంగ్రపల్లి గ్రామములోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ జూనియర్ కళాశాల మరియు ధర్మారం గ్రామములో డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్స్ నిర్వహించారు. జూనియర్ కళాశాలలో 480 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి 53 మంది విద్యార్థులకు మందులు పంపిణి చేశారు .ధర్మారం గ్రామములో 37 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఇద్దరు జ్వరం వున్నవారికి రక్తపు నమూనాలు సేకరించారు. డాక్టర్ విజయకుమార్ మరియు హెల్త్ ఎడ్యుకేటరు ఎ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, ఫైలేరియా మొదలగు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి, కలుషిత నీటి ద్వారా వచ్చే డై హెరియా, జాండిస్, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రతలను క్లుప్తంగా వివరించి, గ్రామ ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించిన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి మరియు చేతుల పరిశుభ్రత, రక్త హీనత గురించి విద్యార్థులకు విపులంగా చెప్పారు. కాచి చల్లార్చిన నీటి ని త్రాగాలని సూచించారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం లో భాగంగా డ్రై డే కార్యక్రమం, మొక్కలు నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమం లో డాక్టర్ విజయకుమార్, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపెర్వైసోర్స్ సదానందం, కుసుమకుమారి, ప్రిన్సిపాల్ ఇందిరమణి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, కార్యదర్శి రాము, మణెమ్మ, కవిత ఏ ఎన్ ఎం లు, దీపిక, సంపూర్ణ, పుష్ప లత ఆశాలు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జయశంకర్ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి,తెలంగాణ కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ఆచార్య జయశంకర్ అని, వారి సేవలు చిరస్మరణీయమని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో తెలంగాణ కోసం ఆచార జయశంకర్ చేసిన కృషిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. జయశంకర్ తన జీవిత ఆశయా కోసం కృషి చేసిన మహానుభావుడని, ఆజన్మ బ్రహ్మచారిగా ఉండి తెలంగాణ ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించినారని, తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుగాంచినటువంటి మహా పురుషుడు అని కొనియాడారు. ముల్కీ ఉద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు అంచలంచలుగా అనేక ఉద్యమాలకు నిర్మాణ సారధ్యాన్ని వహించిచారని చెప్పారు. దురదృష్టం ఏమిటంటే వారు తెలంగాణ రాష్ట్రం సిద్ధించే నాటికి పరలోకథలు కావడం మనందరికీ చాలా బాధాకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల జి రమేష్, బి. ఐలయ్య, ఆర్ స్వామి, మద్రి అవినాష్, సంతోషకుమార్ గార్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయా సాధన కోసం కృషి చేద్దాం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6 (మన వార్తా ప్రతినిధి)**కొత్తగూడెం అర్బన్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం 11వ వార్డు చిట్టి రామవరం ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను మననం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో జయశంకర్ పోషించిన పాత్ర మరువలేనిది చెప్పారు జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నుముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు జయశంకర్ సార్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషలో చక్కటి ప్రామిణ్యం ఉందని తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు కార్యచరణ ప్రణాళికలు రూపొందించారని ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష, వార్డు స్పెషల్ ఆఫీసర్ చాంద్ పాషా, జిఎన్ఎమ్ వసంత దేవి, డ్వాక్రా ఆర్పి కావేరి, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తులసి బాయ్, అటెండర్లు ఈశ్వరి, భవాని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి..



**-మున్సిపల్ కమీషనర్ అయాజ్.**


**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళవారం డ్రై డే తో పాటు నీటి ట్యాంకుల శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వార్డులలో దోమలు ప్రభలకుండా నీరు నిల్వ ఉన్న చోట నీరును పారబోసి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు వ్యాపి చెందుతాయని వార్డులలో ఒక్క చోట నీరు నిల్వ ఉన్న వార్డు మొత్తం సమస్య ఏర్పడుతుందని, వర్షాకాలం కావున వాడే ప్రతి నీటిని మూతలతో మూసివేయాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. వార్డులలో ఉన్న నీరు సరఫరా చేసే ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి , మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, మెప్మా ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసిన ఏసీపీ



**మంచిర్యాల్ ఆగస్ట్ 06 (మన వార్త ప్రతినిధి)**ఈరోజు హైదరాబాదులో రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్నటువంటి గోదావరిఖని ఏ సి పి ఎం. రమేష్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ గార్లు గతంలో వీరు పని చేసినటువంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హత్య కేసులలో కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను జ్యూడీషియల్ రిమాండ్ కి పంపించి త్వరితగతికన కేసును పూర్తి సాక్షాధారాలతో గౌరవ కోర్టుకు ఛార్జ్ షీటు దాఖలు చేసి నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్., చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది. మంచిర్యాల జూన్ మంచిర్యాల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న అశోక్ కుమార్ గారు 2018 సంవత్సరంలో నిర్మల్ జిల్లా పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో జతీ అశీ 82/18 ఐ/ం 302 శ్రీజూషి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం గౌరవ కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..



**-కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి.**

**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):** కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న యువతి యువకులకు ఇస్తానన్న మాట ప్రకారం తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, మరియు కౌన్సిలర్లు అధికారులు. పి ఏ సి ఎస్ చెర్మన్ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేతలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి(ఉల్వనూరు)గ్రామ పంచాయతీకి చెందిన సిపిఐ శాఖ సభ్యుడు కాలం.వెంకటేశ్వర్లు ఈ రోజు ఉదయం ఆనారోగ్యం తో మృతి చెందినాడు కాలం వెంకటేశ్వర్లు మృతి వార్త తెలుసుకొని సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు . వారి భౌతికయంపై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి సంతాపం తెలిపారు. వారి తోపాటు నివాళులర్పించిన వారు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాస్ ఎస్.కె . లాల్ పాషా.రైతు సంఘం జిల్లా సమితి సభ్యుడు వజ్జా వాసు. కాలం అనిల్ మాజీ సర్పంచ్ బిక్ష. తిరుపతి రావు తదితరులు నివాళులర్పించారు.

## స్వచ్ఛదనం పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్



**హుస్నాబాద్ ఆగస్ట్ 6 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**
ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ స్వచ్ఛతనంగా ఉంచుకోవాలని సూచించారు.హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల లో మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ గురించి మొక్కలు నాటడం చాలా ముఖ్యమన్నారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం గురించి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్ఐ తిరుపతి, హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం...

**సైదాపూర్ ఆగస్టు 6 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**



ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం మంగళవారం రోజున సైదాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ సార్ చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ జయంతి వేడుకల్లో మండల ఎంపీడీవో బి .యాదగిరి , ఖాజా బషీరొద్దీన్ కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు..

## మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వ సలహాదారులను కలిసిన
## వినతి పత్రం ఇచ్చిన మాదిగ సంఘాల ప్రతినిధులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్ట్ 6( మన వార్త ప్రతినిధి)**
హైదారాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమ్.నరేందర్ రెడ్డి ని తన కార్యాలయంలో మాదిగ సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి యస్.సి.వర్గీకరణలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చి,కోరినారు.వినతిపత్రం ఇచ్చినవారిలో ఆగం.చంద్రశేఖర్, డా.పిడమర్తి.రవి,దేవని.సతీష్ మాదిగ,గజ్జల.కాంతం, ఊట్ల.వరప్రసాద్,మోదుగు.జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో పలకలు పంపిణీ



**గజ్వేల్ ఆగస్టు 6(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామంలోని అంగన్వాడి 2 కేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పలకలు బలుపాలు బిస్కెట్లు చాక్లెట్లు అందజేశారు ఈ సందర్భంగా లయాబ్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, చిన్నారులకు పలకలు బలపాలు అందజేయడం సంతోషంగా ఉ ందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, లయన్ దొంతుల సత్యనారాయణ, డాక్టర్ లయన్ బాలముత్యం, అంగన్వాడి 2 టీచర్ సరస్వతి, ఆయా రాజమణి, అంగన్వాడి వన్, టీచర్ లక్ష్మి, ఆశా వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు



**గంభీరావుపేటఆగస్టు 6మన వార్త ప్రతినిధి**
ఈ రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ గారు తన సహచరులతో సొషల్ మీడియా గౌరీ శంకర్ గారి అద్వార్యంలొ గంభీరావుపేట పట్టణ నివాసుడైన మారవేణి సాయిలు గారి భార్య పొచవ్వ అనారోగ్యం చెంది ప్రైవేటు హాస్పిటల్లో చాలా పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టారు, నిరుపేద కుటుంబం రోజు వారి కూలి పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న తరునంలొ ఇలాంటి దుర్ఘటన జరగడంతో ఆ కుటుంబం అప్పుల ఊబి లొ కూరుకపొయి బాధపడుతున్న విషయం తెలుసుకొని గంభీరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు యుండి హమీద్ గారు వారి కుటుంబాన్ని పరమార్శించి సియం సహాయ నిధికి దరఖాస్తు చెయడం జరిగింది, ఈ రొజు బాధిత కుంటుంబానికి హమీద్ గారు తన సహచరులతో తృన ప్రయంగా 25ల బియ్యాన్ని, సహయకంగా,కాంగ్రెస్ పార్టీ సొషల్ మీడియా గౌరీ శంకర్ అద్వార్యములొ పంపిణీ చేయడం జరిగింది, ఇ సందర్భంగా వారు మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల వారికి కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ గౌరవనియులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు బాధిత కుటుంబానికి వెన్ను దన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని గౌరీ శంకర్ అన్నారు ఇట్టి కారిక్రమంలో పార్టీ సొషల్ మీడియా గౌరీ శంకర్, సీనియర్ నాయకులు జంగం రాజులు, ఎడబోయన ప్రభాకర్,బంగ్ల రాజు గౌడ్ యువనేత దెశెట్టి శేఖర్,గుడికాడి రాజ్ కుమార్, లక్కం నాంపల్లి,ఎక్కాలదెని చెంద్రం యాదవ్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెట్టి సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు



**-అసత్యపు ప్రచారాలతో కాలం గడుపుతున్నారు.**
**-బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి.**
**-కాంగ్రెస్ నాయకుల కళ్ళకు కనబడడం లేదు.**

**వేములవాడ ఆగస్టు 06 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి వారానికి, 15 రోజులకు ఒకసారి అభివృద్ధి పేరిట అసత్యపు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ప్రెస్ మీట్ లో విమర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ కౌన్సిలర్, సీనియర్ నాయకులు నిమ్మ శెట్టి విజయ్ సిరిగిరి చందు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజులు మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు వారానికి ఒకసారి ప్రెస్ మీట్ లు పెట్టి ప్రజలకు ఇది చేశాం.. అది చేశాం. అంటూ అసత్యపు పోకడలతో కాలయాపన చేస్తున్నది, ఇప్పటివరకు వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని పనులు చేశారో బహిరంగ చర్చకు రావాలని నిలదీశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గానికి ఆలయాల విస్తరణ పేరిట, రోడ్డు వెడల్పుల పేరిట, వంద పడకల ఆసుపత్రి పేరిట ఎంత అభివృద్ధి జరిగిందో కాంగ్రెస్ నాయకులకు కనబడడం లేదని ఎద్దేవా చేశారు. నిండు సభలో బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు ఆడవారి నమ్ముకుంటే మోసపోక తప్పదని చివరికి జుబ్లీ బస్టాండ్ లో కూర్చోవాల్సిందేనని మాట్లాడడం ఇంతవరకు సమంజసమన్నారు. దానికి నిరసనగా వేములవాడ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తే .దిష్టిబొమ్మలు ఎందుకు దగ్ధం చేస్తున్నారు... ఏంటో అర్థం కావట్లేదు అని.అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనడం శోచనీయంగా ఉందన్నారు. బడ్జెట్లో 50 కోట్ల రూపాయల నిధులు వేములవాడ ఆలయానికి పెట్టామని ప్రెస్ మీట్ లో చెప్పి తర్వాత రోజు రాజన్నకు కోడెముక్కులని, మరుసటి రోజు పాలాభిషేకాలని రోజులు గడుపుతున్నారే తప్ప అభివృద్ధి జరిగింది మాత్రం శూన్యం అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఏం జరుగుతుందో కాంగ్రెస్ నాయకులు చూడాలని. లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే వారికి గుణపాఠం చెప్పే రోజులు వస్తాయని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కౌన్సిలర్ కుమ్మరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వాసాల శ్రీనివాస్, అంజద్ పాషా, దుర్మట్ల వెంకటరెడ్డి, మైలారం రాము, కమలాకర్ రెడ్డి, రవిచంద్ర గౌడ్, ప్రేమ్ చారి, బత్తుల మహేందర్ యాదవ్, రాంబాబు, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, ప్రమోద్, తుమ్మల దిలీప్, సంతోష్, లింగం రాకేష్, దమ్మ భాస్కర్, రఫీ, ఉమర్, యూసఫ్, అప్సర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**-ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాపటానికి పూలువేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**


**వేములవాడ ఆగస్టు 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రాజన్న ఆలయ చైర్మెన్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ మరియు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి లు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం పాటుపడతామని తెలుపుతూ ఒక విద్యావేత్తగా అనేకమంది జీవితంలో వెలుగులు నింపి, తెలంగాణ రావాలని తపనపడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఈ రాజేష్,డీ.ఈ రఘునందన్, ఏ ఈ నాగరాజు, గోలి శ్రీనివాస్, ఈఓ సిసి ఎడ్ల శివ, వంశీ మోహన్ ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**శంకరపట్నం,ఆగస్ట్06(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్ కుమార్)**
ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ మండల అధ్యక్షుడు తాటికొండ సదానంద చారి అన్నారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ.. తెలంగాణ ఉ ద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన జయశంకర్ వారసులు విశ్వబ్రాహ్మణ కులస్తులను ఆదుకోవాలన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో వృత్తులు కోల్పోయి జీవనోపాధి లేక ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం మమ్మల్ని గుర్తించి విద్య ఉద్యోగ ఉపాధి కల్పన రంగాలలో విశ్వకర్మ యువతను గుర్తించి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఊకంటి మధుకర్, కస్తూరి రమేష్, ఓదెల దేవరాజు, జక్కోజు రమేష్, పంచకోటి రాజు, లింగమూర్తి,శ్రీనివాస్,రవీంద్ర చారి,సంతోష్, దామోదర చారి, మంతెన శ్రీనివాస్, రాసమల్ల శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహారా సంస్థలో పట్టించుకునే నాథుడే లేకపోయారని ఆవేదన



**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి)** తమకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సహారా ఇండియా ఏజెంట్లు, ఖాతాదారులు కోరారు. జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్లో మంగళవారం వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.సహారా సంస్థలో కోట్లాది మంది పెట్టుబడులు పెట్టారని, సుప్రీంకోర్టు వడ్డీతో సహా బాధితులకు వారి డిపాజిట్ సొమ్మును చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకు పట్టించుకునే నాథుడే లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే దీనికి కారణమని విమర్శించారు. సెంట్రల్ రిజిస్టర్ కోపరేటివ్ సొసైటీ ద్వారా దేశంలోని ప్రతి ఖాతాదారునికీ చెల్లింపులు చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా గతేడాది జూలైలో ప్రకటించారని గుర్తుచేశారు. ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ సహారా ఖాతాదారులు ఎవరూ డబ్బులు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని మాట్లాడారని, అలా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాటలను ఖండిస్తున్నట్టు వెల్లడించారు.వెంటనే పోర్టల్‌ను సవరించాలన్నారు. పోర్టల్, సహారా వాళ్లు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. సహారా ఇండియా సంస్థ డబ్బులు రూ.25 వేల కోట్లు కేంద్రప్రభుత్వం హ్యాండ్ ఓవర్ లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఉన్నాయని చెప్పారు. తమ సంస్థకు విలువైన రూ.2 లక్షల కోట్లు ఆస్తులున్నాయని, వాటిని అవసరమైతే స్వాధీనం చేసుకొని తమకు న్యాయం చేయాలని సహారా ఖాతాదారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేశ్, శ్రీధర్, సాంబయ్య, ఎల్లయ్య, లక్ష్మీపతి, అనిల్, శ్రీనివాస్, సంపత్ ఏజెంట్లు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.